# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 543 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 06 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# కరీంనగర్‌లో టీటీడీ ఆలయం..

ప్రజా గొంతుక డెస్క్ కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు.



# మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ...

ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు సవరణ చట్ట బిల్లు - 2025పై చర్చలో జరగకుండా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పారిపోయారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ కనబరుస్తోందని చెప్పారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసి కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణంగా పేర్కొన్నారు.ప్రియాంక గాంధీ అతి ముఖ్యమైన ఈ బిల్లు సమయంలో పార్లమెంటుకు హాజరుకాకపోవడం అత్యంత దారుణమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలకు సంబంధించిన అంశంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే వీళ్లకు మైనారిటీలు గుర్తొస్తారా? అని నిలదీశారు. దేశంలోని మైనారిటీలను కాపాడుతామని ప్రగల్బాలు పలికే రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుపై చర్చలో ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలని కవిత సవాల్ చేశారు







# వారిని వదలబోం..

## సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించిన వారిని వదలబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు.అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది.అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు.



# భద్రాద్రి రామయ్య కల్యాణానికి సీఎం..

ప్రజా గొంతుక డెస్క్ గత నెల 30వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 5వ తేదీన శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఆలయంలో శ్రీసీతారామ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా భద్రాచలానికి వెళ్లనున్నారు. రాముల వారి ఆలయాన్ని సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తరపున శ్రీసీతారామచంద్ర స్వామికి రాములవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కుటుంబంతో కలిసి తిలకించనున్నారు. అనంతరం సీఎం రేవంత్.. పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేయనున్నారు. ముఖ్యమంత్రి వెంట పలువురు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలు, అధికారులు ఉండనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు.

# క్యాన్సర్ రీసెర్చ్ కేంద్రం ప్రారంభించిన బాలకృష్ణ

ప్రజా గొంతుక డెస్క్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో కొత్తగా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించారు.కార్యక్రమాన్ని ఆసుపత్రి చైర్మన్ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు.






# లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

ప్రజా గొంతుక డెస్క్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మొత్తం 86 మంది మావోయిస్టులు కొత్తగూడెం మల్టీ జోన్-1 పోలీసు బెటాలియన్ కార్యాలయంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు.వారిలో 66 మంది పురుషులు, 20 మంది మహిళలు ఉన్నారు. మావోయిస్టులు బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు అపాలని పోలీసులు నిర్ణయించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకిగా మారారు. దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.




# లెంకలపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి

పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని లెంకలపల్లిగ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం తేదీ 6 /4 /2025 ఆదివారం ఉదయం 9. గంటలకు గణపతి పూజ అభిషేకం, కళ్యాణ అనంతరం ,అన్నప్రసాధన కార్యక్రమం ,శ్రీరామనవమి మధ్యాహ్నం 12 గంటలకు సాయంత్రం 6:30 నిమిషములకు శ్రీ సీతారామచంద్రస్వామి ఊరేగింపు ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లాలోని ,అన్ని మండలాల,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని లెంకలపల్లి శ్రీ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తెలిపారు.

# మర్రిగూడ మోడల్ స్కూల్ నిధులపైవిచారణ చేయాలి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మంజూరైన అభివృద్ధి నిధులపై పూర్తి వివరణ చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలువేరు విష్ణు ఒక ప్రకటన డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధి కోసం నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా బ్యాంక్ ఖాతా సాకుతో గత ఏడాది నిధులను వెనుకకు పంపించి ఈ ఏడాది వచ్చిన నిధుల ను ఖర్చు చేయకుండా చూస్తున్న ప్రిన్సిపాల్ శివ స్వరూపారనిపై ఉన్నంత అధికారులు చర్య తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ ఉన్నంత అధికారులు తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోగలరని తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని సమసమాజ కృషిచేసిన కృష వలుడు, అని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. దేశ సేవకు అంకితమై ఆయన జీవితం స్ఫూర్తిదాయకం మని మర్రిగూడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,దోమల వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలే మల్లయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పరిపాలన సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన అఖండ భారత వనికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా మనసు మాంజలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య ,వీరమల్ల మల్లేష్ ,కాసర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంరాజగోపాల్ రెడ్డి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

చండూరు ,మర్రిగూడ, నాంపల్లి మండలాలలో,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు.చండూరు మున్సిపాలిటీ మర్రిగూడ నాంపల్లి మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం సీఎం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.



# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది ఏప్రిల్ 5)

ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్, మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని అన్నారు మరియు 40 సంవత్సరాలపాటు వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ గారు భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ గారు అన్నారు. ఆ మహానీయులను స్మరింస్తూ.. వారి అడుగు జడలో నడుస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ.ఎస్.మహేందర్, సాయుధ దళ డిఎస్పి. రంగా నాయక్ మరియు %వాదీ% ఇన్స్పెక్టర్, సందీప్ రెడ్డి మరియు %=×% శ్రీ.శైలందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్

- మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జయంతి ఉత్సవాలు

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 5 )

భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని నేతలు కొనియాడారుని ఆయన గుర్తుచేశారు. భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, రాగి అశోక్, గోదల సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయర రవి, దేవుల, రమేశ్, నాగరాజు, ప్రవీణ్, ఎస్.డి. క్రిష్ణ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# గాంధీ నగర్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధి లోని గాంధీ నగర్ లో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు మేకల ఎల్లయ్య, మీసాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు,రంగా శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు జల్దా లక్ష్మినాధ్,వాజీద్, నరసింహ,శ్యామ్, గంగాధర్, బలరాం, రామ్ మోహన్, శ్రీనివాస్, తిమ్మయ్య, సందీప్, దినకర్,,దత్తు గౌడ్,ఆనంద్, అప్పారావు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తినపాక ఎమ్మెల్యే మాయం వెంకటేశ్వర్లు గారిని ఆహ్వానించిన బాలాజీ నగర్ ఆలయ కమిటీ సభ్యులు,

ప్రజా గొంతుక ప్రతిని ధి నక్కల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

తేదీ 5. 4. 2025 మణుగూరు మండలమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పి నపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారికి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామనవమి సందర్భంగా రేపు జరగబోయే శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన మణుగూరు బాలాజీ నగర్ ఆలయ కమిటీ సభ్యులు. ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ పిరి నాకి నవీన్ గారు టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డా.బాబుజగ్జీవన్ రామ్ జయంతి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):



డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలియపరిచారు.డాక్టర్ కౌసర్ బేగ్ మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి అని కొనియాడారు. కౌసర్ బేగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గద్వాల 29వ వార్డు.

# నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని ఆర్కే లేఔట్ కాలనీ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాపాలనలో అన్నీ వర్గాల ప్రజా సమస్యలు తీరుస్తూ మన మహానగర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నందుకు కాలనీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 125 డివిజన్ అధ్యక్షులు లాయక్,షఫి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు అంజలి యాదవ్, డివిజన్ ముఖ్య నాయకులు,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118 జయంతి వేడుకలు

జిల్లా ప్రజలకు బాబూ జగ్జీవన్ రాం 118 జయంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 5)





శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో వెల్కమ్ బోర్డు దగ్గర. బాబూ జగ్జీవన్ రాం 118 జయంతి కార్యక్రమంలో వివిధ దళిత సంఘ నాయకులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనిబాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూచరిత్రలో చిరకాలం నిలిచే మహనీయుల జయంతులు, వర్ధంతిలు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు బాబూ జగ్జీవన్ రాం నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని అట్టడుగు వర్గాల నుంచి ప్రధానమంత్రి ఉన్నత స్థానంలో దేశానికి సేవ చేసిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి దేశానికి సేవ చేస్తూనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎలకట్ట లేనిదని కొనియాడారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూలక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతనం కృషి చేసిన బాబూ జగ్జీవన్ రాం అని వారి జీవిత చరిత్ర అవగతం చేసుకోవాలని, అతి చిన్న వయసులోనే తండ్రిని పోగొట్టుకుని తల్లి పాలనలో సేవా భావంతో దళితులపై వివక్ష సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలుస్తారన్నారు వివిధ హోదాలలో. సేవలందించి. దళిత ప్రజా శ్రేయస్సు కోసం పోరాటం చేసిన మహనీయుడు జగ్జీవన్ రాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి శశికళ, వివిధ దళిత సంఘం, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# .డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ల వేడుకలలోపాల్గొన్న...

57 ఉప కులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల రామచందర్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్సీ ఉపకులాల నాయకులు ఉమ్మడి మ హబూబ్నగర్ జిల్లా ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు ఆకుల రామచందర్, హెలియ దాసరి సీనియర్ నాయకుడు చిన్ని కృష్ణ, హెలియ దాసరి జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి, బేడ బుడగ జంగల గద్వాల జిల్లా యూత్ అధ్యక్షులు బాల రంగడు ఎల్లమ్మ వాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రంగన్న ,స్వామి, దొంబర జిల్లా సంఘం నుండి అధ్యక్షులు కృష్ణ, బైండ్ల జిల్లా సంఘం నుండి జిల్లా అధ్యక్షులు బైండ్ల పరుశరాముడు, హెలియ దాసరి టౌన్ అధ్యక్షులు ప్రవీణ్, మాల దాసరి సంఘం నుండి గుండన్న, ఆంజనేయులు తదితర ఉపకులాల వాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ 57 ఉపకులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల రామచందర్ మాట్లాడుతూ... స్వతంత్రము వచ్చిఇన్ని సంవత్సరాలు అయినా మా 57 ఉప కులాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నాయి. కావున ఈ యొక్క ప్రభుత్వము మా 57 ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ కేటాయించిబి నిధులుసమకూర్చవలెను. మరియు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకంలో మా యొక్క 57 ఎస్సీ ఉపకులాలకు మొదట ప్రాధాన్యత ఇవ్వవలెనని ,ఈ సందర్భంగా అధికారులను కోరడమైనది. అదేవిధంగా మా యొక్క ఎస్సీ 57 ఉపకులాలలో కొన్ని కులాలకు, కుల ధ్రువీకరణ పత్రాలు లలో జాప్యము జరుగుతుంది. కావున ఇట్టి విషయాన్ని అధికారులు గుర్తించి మా యొక్క ఉప కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు తొందరగా మంజూరు చేసి మా యొక్క అభివృద్ధికి తోడ్పడగలరని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# యజ్ఞయాగాదుల వల్ల సకాలంలో వర్షాలు...

ఎల్కూర్ గ్రామంలో 2వ రోజు ప్రతిష్టలు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో యజ్ఞ యాగాదులు చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి పంటలు సుభిక్షంగా పండుతాయని రుత్వికులు తెలిపారు. మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ ఆంజనేయ లక్ష్మణ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శనివారం రెండవ రోజు గణపతి హోమం, బ్రహ్మాది మండల హోమం, యోగిని మండల హోమం, వాస్తు మండల హోమం, పాలికా మండల హోమం, నవగ్రహ హోమం, ఆవాహిక దేవత మూలమంత్ర హోమ, హవన పవమాన హోమం, జపా క్షీరతర్పణ, మంగళహారతి తీర్థప్రసాద కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం విగ్రహాలకు ధాన్యాధివాసం, సెయ్యాది వాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రమేష్ చారి, శశాంక దాస్, ప్రసన్న ,నరేష్, ప్రాణేష్, రాఘవేంద్ర దాస్, గ్రామస్తులు నాగేష్, చక్రధర్ రెడ్డి దంపతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: ఏప్రిల్:05



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలంలోని హాలియా మున్సిపాలిటీ ఆఫీస్ ముందున అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, రాజకీయ వేత్త, సంఘసంస్కర్త, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూర్ నారాయణ గౌడ్, మాజీ హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, హాలియా ఎస్ ఐ సతీష్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జూపల్లి శీను, మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్,ఓబీసీ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, డైరెక్టర్ గొర్ల ఈదయ,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, సైదులుగౌతమ్, సోమశేఖర్,మాజీ యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, ప్రసాద్ నాయక్, చెరుకుపల్లి ముత్యాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్, బూడిద విజయ్, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, కొండ కొండలు, గార్లపాటి గోవర్ధన్, సత్యనారాయణరెడ్డి, సింగారపు నాగేష్, పోలే మధు, బూడిద ఏసు, వూర వెంకటయ్య, గార్లపాటి శేఖర్, ఎడవెల్లి రాంబాబు, తక్కలపల్లి రవి, యాకోబు, జీవన్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకరాలు...

జయభారతి కుటుంబ సభ్యులను పరామర్శించిన,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాలు జయభారతి కొన్ని రోజుల కిందట ఇంట్లో అగ్ని ప్రమాదాన్నికి గురై మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందిన జయభారతి కుటుంబ సభ్యులను వారి స్వగృహ నందు శనివారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతిరాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్, లత్తిపురంవెంకట్రామిరెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, పులిపాటి వెంకటేష్, భాస్కర్ యాదవ్, నాగరాజు,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కౌసర్ బేగ్,సమి తదితరులు ఉన్నారు.పట్టణ, ఆయా మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు..



# భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

సూరంశెట్టి కిషోర్....ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా బాబూ జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోటా దేవిడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మీ స్వాతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి దేవిడ్, జింకల కోటేశ్వరరావు షేక్ జాకీర్ హుస్సేన్ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు టీవీ రెడ్డి పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్, మోదుగు బాబు, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి పట్టణ మహిళా నాయకురాలు బాహటం వనజ బాహటం శ్రీనివాసరాజు జనార్ధన రావు మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు

# ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు...

మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ హర్షిత స్కూల్లో,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):



గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని శ్రీ హర్షిత స్కూల్ లో నేడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని అలాగే ఆయన భారత స్వతంత్ర సమర యోధుడు, రాజకీయ నాయకుడు భారతదేశంలో అనేక రకాలుగా సేవలందించిన బాబు జగ్జీవన్ రావు జయంతిని శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్వేతా రాణి మాట్లాడుతూ... బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేశారని వారి పోరాట స్ఫూర్తిని మనం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేతా రాణి, స్కూల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయుడు ఉదయ్ రాజ్, ఉపాధ్యాయురాలు రజిత, సానియా, లీలావతి విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల సందర్భంగా ఘన నివాళి అర్పించిన గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , జిల్లాఉప సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి రంజిత్ కుమార్ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి .

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తానందు 118 జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాము. విగ్రహానికి పూలమాలతో ఘనంగా సత్కరించాము ఆయన ఆశయాలను యావత్ సమాజానికి తెలియజేస్తూ. వారి ఆశయాల కోసం పనిచేస్తామని తెలియజేశాము. ఈ కార్యక్రమంలో యం ఎస్ పి ( మహాజన సోషలిస్ట్ పార్టీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుతూరుగంటి అంజయ్య మాదిగ యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు తూరుగంటి రాము సూరేపల్లి నాగేశ్వరరావు కనకం జనార్ధన్ బాకీ శ్రీను మంద గోపాలరావు కంచర్ల మోహన్ చిప్పలపల్లి వీరస్వామి దుద్దేలా సైదులు, బొడ్డు శ్రీను బండి రవి కుక్కల రాములు

# మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వజయంతి

డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు భూమి పూజ చేసిన నాయకులు
మంగపేట // ప్రజా గొంతుక // ఏప్రిల్ 05:



ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం కొమురం బీమ్ విగ్రహం ఎస్సి కమింటి హాల్ పక్కన బాబు జగజీవన్ రామ్ జయంతినీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ పరికి శ్రీను ఈస%శీ%పెల్లి సురేందర్ మాదిగల ఆధ్వర్యంలో మాన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య గారు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ భూమి పూజ చేశారు. దళిత గిరిజన సంఘాల నాయకులు ప్రతి సంవత్సరా%శీ% ఎస్సి మాదిగ ఎస్టీ సంఘాలు అందరు ఐక్యతతో ప్రతి విషయం లో కలసి మెలిససి ఉంటు కార్యక్రమాలు జరుపుకోవాలి మన కోసం పోరాడి ప్రాణాలను విడిచిన మహా నీయులకు జయంతులు వర్ధంతులు కలసి జరుపుకోవాలి 1908 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగజీవన్ రామ్ జన్మదినోత్సవన్నీ జరుపుకుంటు షెడ్యూల్ కులాల వంటి అణగారిన ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు బాబు జగజీవన్ రామ్ బీహార్లో అంట్టరాని వారిగా పరిగణించబడిన కులంలో జన్మించాడు 1936నుండి పార్లమెంటరియన్ అయ్యాడు 1986వరకు సేవాలాందించారు ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డ్ జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యులు అయన బారతరాజ్యాంగ లో సభ్యులుగా పనిచేశారు అతి చిన్న వయస్సులో కూడా మంత్రికూడా ఆయన 1970నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు తరువాత 1977 నుండి 1979 వరకు మొట్ట మొదటి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు అక్కడ అయన నలభై సంవత్సరాలకు పైగా అనేక మంత్రిత్వ శాఖలలో హృదయపూర్వకంగా పనిచేశారు ఈ లాంటి మహనీయుల విగ్రహాల పెట్టుకొనుట కోసం ఈరోజు డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాల భూమి పూజ భూమి నిర్వహించటం జరిగింది. పూజ చేయుటకు వచ్చిన మండల అన్ని రాజకీయ పార్టీ నాయకులు జిల్లా మండల కుల సంఘాల సిద్ధంశెటి వైకుంఠ%శీ%, కుడుముల లక్ష్మనారాయణ సిపిఎం ప్రసాద్ పూనెం రాములు టీవీ హిదయాతుళ్ళ తాటి నాగరాజు చదా మల్లయ్య సైయాద్ హుసేన్ %దీబీూ% మండల అధ్యక్షులు జానకిరామ్ ఇట్టి కార్యక్రమం లో పత్రిక మిత్రులు కూడా పాలుగోన్నారు రజాక సంఘం జిల్లా నాయకులు చల్లగురుగుల తిరుపతి నేతకానీ సంఘం జిల్లా ఉపఅధ్యక్షులు పూసల నర్సింహారావు మాల మహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రబాబు %మీూ% జిల్లా నాయకులు వెంపెల్లి మల్లేష్ మాదిగ కర్రీ శ్రీను కర్రీ రామ్మోహన్ మురుకుంట్ల నరేందర్ దాగం శ్యాము లలిలి పెల్లి సారయ్య గాజర్ల రాజు వ్యాసం హరిష్ గుడివాడ శ్రీహరి నిమ్మగడ్డ ప్రవీణ్ కొండగోర్ల ఉపేందర్ లంజపెల్లి ఆదినారాయణ ఎల్బీ ముత్యాలు ఉగ్గుమల్ల మల్ల గణేష్ దాసరి బుజ్జి బేత నరసింహారావు నైనారపు కేశవులు నిడదవోలు శ్రీను బుల్లికుంట సాంబయ్య పూసల నర్సింహారావు రాజకీయ పార్టీ నాయకులు వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బస్సులో పోగొట్టుకున్న బ్యాగును.. బాధితరాలకి అందజేసిన ఆర్టీసీ సిబ్బంది...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, రాజోలి గ్రామం నుండి శనివారం ఉదయం నైట్ హాల్ట్ బస్ రాజోలి నుండి కర్నూలుకు ప్రయాణం చేసే బస్సులో.. ఓ మహిళా ప్రయాణికురాలు తన బ్యాగును మరిచిపోయి, కర్నూల్ బస్టాండ్లో దిగిపోయింది. గద్వాల డిపో ..టి జి ఎస్ ఆర్ టి సి బస్సు డ్రైవర్ బి. శ్రీనివాసులు ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును గమనించి, రాజోలి బస్సు ఇన్ ఫార్మర్ ఎం చిన్న రాజుకు సెల్ ఫోన్ లో సమాచారం చేరవేశారు. చిన్న రాజు తనకు తెలిసిన అన్ని గ్రూపులో సమాచారం చేరవేయడం జరిగింది. బ్యాగును పోగొట్టుకున్న మహిళా ప్రయాణికురాలు గ్రూపులో సమాచారం తెలుసుకొని, నేరుగా గద్వాల డిపోలో తమ బ్యాగును బస్సు నెంబర్ :04 9 6 ను గమనించి ,బస్సు డ్రైవర్ శ్రీనివాసులు మరియు కండక్టర్ వెంకటేశ్వర్లు ఆమెను విచారించి డిపోలో ఆమె బ్యాగును ఆమెకు అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రాజోలి గ్రామస్తులు బస్సు డ్రైవర్ ,కండక్టర్ లతో పాటు బస్సు ఇన్ఫార్మర్ ఎం చిన్న రాజును కూడా కృతజ్ఞతలతో అభినందనలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి బండ శ్రీశైలం ,లక్ష్మీనారాయణ.



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ,వర్గ సభ్యులు బండ శ్రీశైలం ,సిహెచ్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ రబీ సీజన్ ధాన్యం వచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తారుగుతూకంలో మోసాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందుకు రైతులకు వడదెబ్బ తగలకుండా కేంద్రాలలో రైతాంగానికి ,హమాలీలకు ,మంచినీళ్లు ,టెంట్లు వేసి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. చండూరు మండల సిపిఎం మండలకార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాల్లో రబీ సీజన్లో వరి ధాన్యం బాగా పండిందని రైతాంగం అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు అక్కడక్కడ ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మొ గుదాలవెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య ,వరికుప్పల ముత్యాలు, వెంకటయ్య ,కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు 118 వ -జయంతి వేడుకలు.

పాల్గొన్న కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఎదురుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావుతో కలిసి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహ నీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని,డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాస రావు,బిసి సంక్షేమ అధికారి సరోజ, ఎస్సీ సంక్షేమ అధికారి రమేష్ బాబు,డిపిఒ నాగేంద్రం,తహసీల్దార్ మల్లికార్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చలివేంద్రాన్ని ప్రారంభించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








మధిర మండలం వంగవీడు బస్సు సెల్టర్ వద్ద ఐలూరి కోటిరెడ్డి మంగమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా నూతన చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు బాటసారు లకు దాహం తీర్చాలనే సదుద్దేశంతో చలివేంద్ర%శీ% ఏర్పాటు చేయడం జరిగిందని దీన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగవీడు గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్ పెద్దలు ప్రతాపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుక్క మోహన్ రావు ఏలియా బాబు సాహెబ్ పంచాయతీ సిబ్బంది దర్శి నాగరాజు మోదుగు రాజా సిద్దిపోగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు వాహనాలు తనిఖీ. ప్రయాణికులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

ప్రజాగొంతుక. కామారెడ్డి/సదశివనగర్ ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ వద్ద ఏఎస్ఐ గంగాసాగర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు వాన దారులకు పలు సూచనలు చేసినారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని వారు అన్నారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ లైసెన్స్ ఆర్ సి దగ్గర ఉంచుకోవాలని వారు అన్నారు ప్రతి ఒక్క వాహనదారుడు సీట్ బెల్ట్ ధరించాలని వాన దారులకు పోలీసులు సూచించారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నివారణ అరికట్టవచ్చని ఏఎస్ఐ గంగాసాగర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాసాగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పెగళపాడు గ్రామంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం పెగళపాడు గ్రామంలో భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమం సగుర్తి శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పగళ్లపాడు మాజీ సర్పంచ్ సగుర్తి రాజేశ్వరి వెంకట నారాయణ మాజీ ఎంపీటీసీ సగుర్తి కిషోర్ బొబ్బిలపాటి బాబురావు మేకల రమేష్ సగుర్తి వెంకటేష్ సక్కుర్తి అఖిల్ చావల ముత్యాలరావు వినోద్ ప్రశాంత్ నరేష్ గ్రామ యువత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా మాజీ ఉపరాష్ట్రపతి జగ్జీవన్ రావు. జయంతి.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 5, 1908 లో బీహార్ రాష్ట్రం లోని భోకపూర్ జిల్లా చంద్వా గ్రామంలో శోభి రామ్ వాసంతి పుణ్య దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన జీవితం రాజకీయంగా వృద్ధి చెందిందని, క్విట్ ఇండియా పోరాటం, గ్రీన్ రెవల్యూషన్ వంటి పోరాటాల్లో పాల్గొన్నారు తెలిపారు. 1952 .56 సమాచార మంత్రిత్వ శాఖ, 1956.62 లో రైల్వే మంత్రిత్వ శాఖ, 1962.63 లో రవాణా, కమ్యూనికేషన్ శాఖలు నిర్వహించారని తెలిపారు. 1967.70 కాలంలో గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా హరిత విప్లవానికి నాంది పలికారని తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంట్రియన్ గా, 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు రాజీవ్ యువ వికాసం క్రింద యువత, అర్హులైన వారు యూనిట్ల స్థాపనకు ఈ నెల 14 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత నాలుగు నేలల క్రితం ప్రభుత్వం వసతి గృహాల మేనూ 40 శాతం. పెంచిందని, తద్వారా మంచి భోజనం విద్యార్థులకు అందజేయడం జరుగుతున్నద్ తెలిపారు. ప్రతి ఇన్స్టిట్యూట్ కు ఒక అధికారిని నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించి నివేదికలు సమర్పించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని, జిల్లాలో 60 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఎంపీ గా, ఉప ప్రధానిగా పనిచేశారని, రాజకీయంగా ఉన్నతిదయ్యాడని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో శాఖ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పలువురు పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీఓ వీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు ఎలా ప్రారంభోత్సవం చేస్తారు

తీవ్రంగా ఖండిస్తున్నాం బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల.సుదర్శన్
వలిగొండ ఏప్రిల్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభోత్సవం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వలిగొండ బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్. అన్నారు ఆయన శనివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు చేయవలసిన ప్రారంభోత్సవాలు కార్యకర్తలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ఇదేమన్నా కాంగ్రెస్ పార్టీ జాగీర అని ఆయన ప్రశ్నించారు వెంటనే జిల్లా కలెక్టర్ వారిపై చర్యతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అలానే ప్రజా పంపిణీ రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం బరిస్తున్నందున అన్ని గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఏలే చంద్రశేఖర్ కొప్పుల యాదిరెడ్డి కందుల తానేష్ మంద నరసింహా లో డే లింగస్వామి మారోజు అనిల్ కుమార్ ఎలిమినేటి వెంకటేశం మందుల నాగరాజు ఎదురుగట్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## బాబు జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





భారత మాజీ ఉపప్రధాని భరతమాత ముద్ద బిడ్డ బాబు జగజ్జీవన్ రాం జయంతి ని పురస్కరించుకుని పి ఆర్ టీ యూ టీ ఎస్ మధిర మండల శాఖఆధ్వర్యం లో స్థానిక యం పి డి ఓ ఆఫీస్ ఆవరణలో జగజ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ జగజ్జీవన్ రాం 1908 ఏప్రిల్ 5 న బీహార్ లో జన్మించి చిన్నతనం నుండే ఆదర్శ భావాలతో నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకుని అంటరాని తనానికి వ్యతిరేకం గా సమానత్వం కోసం పోరాడి జాతీయ ఉద్యమం లో కూడా పాల్గొని స్వాతంత్ర అనంతరం ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్ లో మంత్రిగా పనిచేసి 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం లో భారత ఉప ప్రధానిగా వ్యవసాయ రక్షణ కార్మిక రైల్వే తదితర మంత్రిత్వ శాఖలను సమర్ధవంతం గా నిర్వర్తించి భారత జాతి పై చెరగని ముద్రవేసారు. ఆయన స్ఫూర్తితో అందరం కుల మతాలకు అతీతం గా కలసి కట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి ఉపాధ్యక్షులు కొమ్ము.శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి తూమాటి.కృష్ణా రెడ్డిమధిర మండల అధ్యక్ష ప్రధానకార్యదర్సులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి పోలె సుధాకర్ ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్షులు బి మదన్ మోహన్ రెడ్డి నాయకులు పురం.సంగారావు,పిల్లి.నరసింహారావు ఎల్ అప్పారావు మల్లెల శ్రీనివాస్ చెడే సతీష్ టీ అజయ్ కుమార్ యం నాగేశ్వరరావు రుద్రపోగు శ్రీనివాస్ వి వి ఎన్ రాజు పి రత్నబాబువై సుధాకర్ఆర్ రామారావు శీలం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలు కడుపునిండా అన్నం తినేందుకే సన్న బియ్యం..

మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే సన్న బియ్యం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డు బియ్యం పురుగు,తుంటేలతో నిండి ఉండేవని వాటిని తినలేక, దళారులకు విక్రయించే వారన్నారు. దానిని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. వీటి ద్వారా నిరుపేద కుటుంబంలో కడుపునిండా అన్నం తింటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైదుల్,గ్రామ కమిటీ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,కృష్ణారెడ్డి,సునీల్ రెడ్డి, నరసింహ, బాలా గౌడ్,మండల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుర్మయ్య, ఐఎన్టియుసి స్వామి గౌడ్,సుదర్శన్, చంద్ర వర్ధన్,శ్రావణ్, శ్రీను,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
శనివారం 06 ఏప్రిల్ 2025

# ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలుప్రారంభం

గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్ వరకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు శ్రీసీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలకు ఏర్పాటు పూర్తి ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 5)సూర్యాపేట



శ్రీరామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 48వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్ లోని కళ్యాణ మండపం వరకు భక్తుల సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పోతుగంటి మనోహర్ మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. నేడు అలంకార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణా న్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. సీతారామ కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, కాసం జగన్, వీర్లపాటి రమేష్, పోతుగంటి మనోహర్, మహంకాళి రమేష్, మురారిశెట్టి శ్రీధర్, గుడిపాటి సురేష్, అనిల్, ఉదయ్, గుడిపాటి రమేష్,బూర్ల మధు, రామినేని శ్రీనివాస్, యామా రవి, వందనపు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ -జయంతి వేడుకలు

-అయిజ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా వంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మాదిగవాడలోని ఆయన విగ్రహానికి ఆయన 118 వ -జయంతి సందర్భంగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు నాగర్ దొడ్డి వెంకట రాములు మాట్లా డుతూ..ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ సేవల గురించి గొప్పగా చెప్పారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఫలాలను పేదలకు అట్టడుగు వర్గాలకు అందేటట్టు చేశాడు. ఈయన భారత కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవి ఉప ప్రధానిగా పని చేశారు. రాజకీయంగా ఎదుగుతూ బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు చేసి రిజర్వేషన్ ఫలాలు ఫలాలు ప్రజలకు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా పులికల్ ప్రభాకర్ ఆయన గురించి గొప్పగా పాట పాడి సబికులనుఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ గోరంట్ల రాణమ్మ, అఖిలపక్ష కమిటీ నాయకులు దండోరా ఆంజనేయులు మెడికల్ తిరుమల్ రెడ్డి ఎండి తాహెర్, ఎస్పి హనుమంతు,టిఆర్ఎస్ అంజిబాబు, లెనిన్ బాబు, బుడగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, డ్రైవర్ కృష్ణ, మీడియా ప్రతినిధి వెంకటేష్, సుబ్బన్న, రాజరత్నం, క్రిస్టఫర్, సుదర్శన్ రెడ్డి, శాస్త్రి, ప్రకాష్, మహేష్, అనిల్ పట్టణంలోని పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు నిర్వహించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ.

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




అణగారిన ప్రజల హక్కుల దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతవాది. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ ప్రజాసంఘాల నాయకులు అందె రవి దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్ దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ తడుగుల విజయ్ జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతా వాది. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారు అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా -సమత దివాస్ గా జరుపుకుంటారు-ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయన ప్రేరణ వచ్చింది అప్పుడు ఆయన అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా మరియు రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో కేంద్ర మంత్రిగా కొనసాగారు .లి జనతా పార్టీ ప్రభుత్వం లో 1977 నుంచి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. సత్యాగ్రహం. ఇండియా వంటి ఉద్యమాలలో. గాంధీజీ వెంట నడిచారు తన 78 వేట కన్నుమూశారు. అనుసరించిన ఆదర్శాలు ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేటి తరానికి జగ్జీవన్ రామ్ జీవితమే ఆదర్శం ఆయన బాటలో యువత ప్రయాణించాలి. జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు బోయిని నారాయణ ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్ కుల పెద్దలు మాదాసి సదానంద కరుణాకర్ నవీన్ రాజు మాల మహానాడు నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.

సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక
వలిగొండ ఏప్రిల్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి.

భారత దేశ మాజీ ఉప ప్రధాని సామాజిక ఉద్యమాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు పిలుపునిచ్చారు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంతో పాటు పొద్దుటూరు వేములకొండ గ్రామాల్లో వారి విగ్రహాలకు మరియు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా మరియు వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని వారు నిర్వహించిన మంత్రి పదవులలో నిమ్నవర్గాలకు అట్టడుగు వర్గాల పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక పథకాలను రూపొందించి అమలు చేశారని భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ రాజ్యాంగ ఫలాలను దేశంలో అమలయ్యే విధంగా 45 సంవత్సరాల పాటు కృషి చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి,సంగిశెట్టి క్రిస్టఫర్, శీలం స్వామి,రాపోలు పవన్ కుమార్,బట్టు ఎల్లయ్య,పల్లెర్ల రామచందర్, కూచిమల్ల నగేష్,సలిగంజి బిక్షపతి, జోగు అంజయ్య,నానచర్ల రమేష్,కొండూరు సత్తయ్య, పోలేపాక మత్స్యగిరి, సుద్దాల సాయికుమార్, సలబద్రి మహేందర్,కాడిగళ్ళ లింగయ్య,పల్లెర్ల మధు, భాస్కర్,పోలేపాక చెమ్మయ్య, బోడ బాలయ్య,కాడిగళ్ల రాకేష్, వల్లమళ్ల మచ్చగిరి, జక్కల మచ్చ గిరి, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్పూర్తితో యువత ముందుకెళ్లాలి.

ఎమ్మార్పీఎస్ నాయకులు దేవయ్య మాదిగ ,ముక్కెర ముఖేష్ మాదిగ
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 5 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో దేశ మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరికెళ్ల దేవయ్య మాదిగ మరియు మండల ఎంఆర్పిఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం నుండి భారతదేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి కార్మిక శాఖ మంత్రిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకులాల పేదల కోసం పనిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాలకు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సమానత్వం కోసం పోరాటం చేసిన ఘనత డాక్టర్ జగ్జీవన్ రామ్ కు చెందుతుంది ఆయనను యువత స్పూర్తిగా తీసుకోని ఆదర్శంగా నిలవాలి అని అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడిపె విజయ్, ధైనంపెల్లి సుమన్ ,పోతు రమణారెడ్డి, పసుల ప్రవీణ్, గాదె రాజేందర్, మారేపల్లి మోహన్ ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జి సదయ్య, మారపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



రాగంపేట గ్రామం, ఖానాపురం మండలం, వరంగల్ జిల్లాకు చెందిన కుందేనపెల్లి బిక్షమయ్య - రాధమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారు కుందేనపెల్లి రమేష్, సోమేశ్వర్, జానయ్యలు. వీరిలో పెద్ద కుమారుడు కుందేనపెల్లి రమేష్. భారతదేశానికి సేవ చేయడం కోసం మొదటి ప్రయత్నంలోనే ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో తేదీ :- 20/03/2001 సంవత్సరంలో ఆర్మీలో చేయడం జరిగింది. 2001 - 2025 ( 9 రాపిడ్ ఇంజనీర్ రెజిమెంట్ ) బెంగళూరు కర్ణాటక రాష్ట్రంలో 2001- 2003, జమ్మూ కాశ్మీర్ 2003- 2006, అరుణాచల్ ప్రదేశ్ 2006- 2009, మణిపూర్ 2009- 2012, అలహాబాద్ ఉత్తరప్రదేశ్ 2012- 2017 , బెంగళూర్ కర్ణాటక 2017- 2021, మీరట్ ఉత్తరప్రదేశ్ 2021- 2025, హెడ్ క్వార్టర్స్ మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ అండ్ సెంటర్ బెంగళూర్, కర్ణాటక రాష్ట్రంలో తేదీ:- 31/03/2025 రోజున రిటైర్డ్ అవ్వడం జరిగింది. 24 సంవత్సరాలు ఇండియన్ ఆర్మీలో వివిధ హోదాలలో సేవ చేసి పదవి విరమణ పొంది తన సొంత గ్రామమైన రాగంపేట గ్రామ యువత రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమారులు జయఆనంద్, రవీంద్ర ఉన్నారు. రాగంపేట గ్రామ పెద్ద సిరిపోతుల వీరస్వామి మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో చేరి 24 సంవత్సరాల సేవ చేయడం అభినందనీయం అన్నారు. భైరబోయిన ఐలేష్ మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో మొట్ట మొదటి సారీ ఇండియన్ ఆర్మీలో చేరిన వ్యక్తి, గ్రామ యువత ఆదర్శంగా తీసుకొని ఎంత మంది పోలీస్ శాఖలో చేరడం జరిగింది. రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ మాట్లాడుతూ ఆర్మీ అగ్నివీర్, పోలీస్ రిక్రూట్మెంట్ కోసం ప్రిపేర్ అవుతున్న యువతకు సలహాలు సూచనలు అందిస్తాను అని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగంపేట గ్రామస్తులు సిరిపోతుల వీరస్వామి, భైరబోయిన ఐలేష్, కందిమల్ల బిక్షపతి, కన్నె నరేష్, గడ్డం అనిల్, భూక్య దేవేందర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తదితరులు పాల్గొనడం జరిగింది.

# 9వ తేదీన పత్తిపాక గ్రామ తైబజార్ వేలం పాట

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 5 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ పంచాయతీ తైబజార్ వేలంపాట కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి కొర్రే రాజారాం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు 9వ తేదిన ఉదయం 10 గంటలోపు మూడువెయిల రూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పేరు నమోదు చేసుకున్న వారు మాత్రమే వేలం పాట పాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ వేలం పాట లో ఎక్కువ ఎవరికి పాడితే వారికి తై బజార్ ఇవ్వడం జరుగుతుందని, తై బజార్ లో ఎక్కువగా పాడిన వారు సగం డబ్బులు అప్పుడే చెల్లించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు తై బజార్ దక్కించుకున్న వారు ఏడాది పాటు రవాణా,సంతలో వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# దళితుల హక్కుల కోసం పోరాడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రావ్.

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 5



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సమాజంలో దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు శనివారం ఆయన జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించడమే కాకుండా స్వాతంత్ర అనంతరం చిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో కార్మిక కమ్యూనికేషన్ మంత్రిగా పని చేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆయన జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, కట్టయ్య ,మార్కండేయ, మస్క కుమారస్వామి,వలుపదాసు వెంకటరమణ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( కొత్తగూడెం) మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ ప్రధాన రహదారి భద్రాచలం నుండి విజయవాడ వెళ్తున్న ప్రధాన రహదారి లో రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర కల్వర్టు ఆనుకొని లోయ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. :. ఈ లోయ కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయి . వర్షాల వల్లనో మరి ఫుట్ పాత్ నిర్మాణంలో నాణ్యత లోపం వల్లనో ప్రమాదకరమైన గుంట ఏర్పడింది.లోయ కారణంగా వాహనాలు అదుపు తప్పి గుంటలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ ఇక్కడ ప్రమాదం జరిగినట్లయితే ప్రాణాలకు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది రాత్రివేళ సరియైన వీధిలైట్లు లేక పోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది అని ఈ ప్రమాదకర పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి లోయను పూడ్చాలని . ఫుట్ పాత్ ను మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.ఈ ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రయాణికుల భద్రతను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# కనుల పండువగా..మండపారాధన కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 5)







లక్ష్మి,పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని పల్లకీ లో విగ్రహాల ఊరేగింపు శనివారం ఈశ్వరాలయం ముందు నుండి పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కనుల పండుగ సాగింది.పాపన్నపేట లోని పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట ఉత్సవాలు మెదటి రోజు వైభవంగా జరిగాయి.వేద బ్రహ్మణులు విశ్వనాథం శర్మ,శ్రీనివాస్ శర్మ,రాము శర్మ,అనంత శర్మ,హరిశర్మ లు గణపతి పూజ,మండపారాధన,యాగశాల ప్రవేశం,జలధివాసం,బింబశుద్ధి,హెూమం,ప్రదోష పూజ నిర్వహించారు.పొతేదార్ మల్లన్న సోదరులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా గ్రామ యూత్ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం జరగనుంది.సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం,ధ్వజ శిఖర ప్రతిష్ట,యంత్ర ప్రతిష్ట ఉత్సవానికి రంగంపేట పిఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఈ పూజ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.భక్తుల రద్దీకి తగు ఏర్పాట్లు చేశామన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా

మహనీయుల ఆశయాల అమృత ధారగా మారాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, మీర్పేట్ మున్సిపల్ లో"“బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలు, చాటించిన మార్గదర్శకత్వం నేటి సమాజానికి అతి ముఖ్యమైన మార్గదర్శనం” అని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీవెనలు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-%“సమాజంలో అన్యాయానికి, అసమానతలకు ఎదురుగా నిలబడి, సామాజిక న్యాయం సాధనకు జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం. మనం ఆయన ఆశయాలకోసం కృషి చేయాలి. అందరికి సమాన హక్కులు, అవకాశాలు కలిగే సమాజం నెలకొల్పడమే ఆయనకు నిజమైన నివాళి” అన్నారు.. ఈ కార్యక్రమంలో మీర్పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సాహం, భాగస్వామ్యం వేడుకకు మరింత వైభవాన్ని అందించింది.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:05



స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిడమనూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొని దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేశారని, మొట్టమొదటి దేశ ఉప ప్రధానిగా ఆయన భారతదేశానికి సేవలు అందించారని దళిత సంఘాల నాయకులు కొనియాడారు. దళితుల హక్కుల కోసం, దళితుల సాధికారత కోసం, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ముందుకు తీసుకు పోవడం కోసం దళిత సంఘాలు ఐక్యంగా పోరాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఆదిమల్ల ఎల్లయ్య, కొండేటి శ్రీను, వింజమూరు ప్రభాకర్, బొజ్జ పుల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు ఉన్నం చిన్న వీరయ్య,బొల్లం రవి, విశ్వనాధుల రమేష్, మెరుగు మధు, ఇంజమూరి కర్ణాకర్, బొజ్జ చిన్న, పోలే రవి, కందుకూరి కోటేష్, పూలే దేవిడ్,ఆదిమల్ల భాస్కర్, జన్నపాల రమేష్, బొజ్జ యేసు, బొజ్జ నాగయ్య, పెరుమాళ్ళ మట్టయ్య, నల్లబోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేల డప్పుల తో మహా ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేల డప్పుల తో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో డా. బాబు జగ్జీవన్ రామ్ భవనం నుండి జమ్మూ మాషీద్ వరకు డప్పులతో మహా ర్యాలీ నిర్వహించారు. అనంతపురం అంబేద్కర్ చౌరస్తా లో డా బాబు జగ్జివన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు .యొక్క సేవలను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్ట మొదటి ఉప ప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి మరువలేనిది.వారు చేసిన సేవలను ఆశయాలను అతని యొక్క జీవిత చరిత్రను కూడా ప్రజల ముందు ఉంచాలని అదేవిధంగా నేటి తరం విద్యార్థులకు తెలియ చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి జీలకర సాంబయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశిం,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్, అంతటి శివ,కడెం బుచ్చయ్య,మంద వెంకటయ్య,బుషిపకు లాలయ్య,శంకర్ వివిధ గ్రామాల మాదిగలు అత్యధికంగా డప్పులతో తదితరులు పాల్గొన్నారు.



# పెరాలసిస్ పేషెంట్ కుఆర్థికసహాయంఅందజేసిన.

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీటీంసభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

నంద్యాలజిల్లానందికొట్కూరుతాలూకామదిగట్లపేట,గ్రామవాస్తవ్యులైన స్వాతి భర్త వెంకటేష్ దంపతులకు జన్మించిన (8)నెలలబాబుకువెన్నెముకలోఇన్ఫెక్షన్,సోకిఆ వెన్నెముకనుండిమెదడుకు వెళ్లే నరాల నుండి ఇన్ఫెక్షన్ మెదడుకు చేరటంవలనపెరలాసిస్ రావటంతోకర్నూలులోని కిమ్స్ హాస్పిటల్,లో అడ్మిట్అయ్యారు,కిమ్స్ ఆస్పత్రి వైద్యులు సర్జరీ చెయ్యాలని చెప్పారు. బాబు గత (12) రోజుల నుండి (ఇంటెన్సివ్ కేర్ యూనిట్) లో ఉన్నాడుసర్జరీకిదాదాపురూ(మూడులక్షల)లక్షలరూపాయలుఖర్చుఅవుతుందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బాబు తండ్రి వెంకటేష్,కిరాణంషాపులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆసుపత్రిఖర్చులకోసం సోషల్,మీడియాసహాయంతో బాబు తండ్రి అయినవెంకటేష్(గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీటీంనుఆశ్రయించిరిక్వెస్ట్,చేయడంతోటీంసభ్యులుసామాజికబాధ్యతగా భావించిఆసుపత్రికివెళ్లి,పేషెంట్అయినబాబు,కుటుంబసభ్యులను,పరామర్శించి రూ 53250/- రూపాయలుటీంసభ్యుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోయుగంధర్,రెడ్డి,ఆంజనేయులు,ఉదయ్,సంజీవ్,కుమార్ సలీం,అశోకు,తదితరులుపాల్గొన్నారు.

# హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

బోస్ ఛానల్ చైర్మన్ బొల్లా  రామకృష్ణకు,
గద్వాల జిల్లా ప్రతినిధి  ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):



ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే మంచి మనసు..చెరగని చిరునవ్వు..కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం..కల్మషం లేని ఆదరణ..చెడు తలంపు ఎరుగని మనస్తత్వం..ప్రేమాభిమానాలు కురిపించే నైజం...ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన బొల్లా రామకృష్ణకు సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ: ఏప్రిల్:05



నల్లగొండ జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ మరియు తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసినారు రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని పేదరికంలో పుట్టి పెరిగిన బాబు జగ్జీవన్ రామ్  సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచినాయి పేదరికంలో జన్మించిన జగ్జీవన్ రామ్  అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని కొనియాడినారు

# సన్న బియ్యం పంపిణీ చరిత్రత్మక నిర్ణయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 5:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి, దంతాన్ పల్లి, మరియు గుండ్లపల్లి గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్టి మరియు గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో  గ్రామాల పెద్దలు మరియు రేషన్ డీలర్స్, నాయకులు, యువకులు, సివిఆర్  యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఘనంగా వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ ఏప్రిల్ 05, కీసర ప్రతినిధి.



స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీర్యాల మల్లన్న గుడి వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రాపోలు రాములు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బలిదే రమేష్ గుప్తా పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా అలాగే రాజకీయ రంగంలో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో కీలకమైన రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలతో భారతదేశానికి ఎంతో కీర్తిని తెచ్చాడని, పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ మొరుగు ముత్యాలు, సీనియర్ నాయకుడు బక్కని నర్సింగ్ రావు, జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, ఎడ్ల బాలయ్య, గోధుమ కుంట మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య, యాదిగిరిపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్ము మల్లేష్, వనందాసు లక్ష్మీనారాయణ గౌడ్, శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంచాల ప్రవీణ్ కుమార్, కోలా నరసింహ, గరూగుల మల్లేష్ , కీసర మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు పులగుర్ల శ్రీనివాస్, కురం రాము ,మేడ్చల్ నియోజకవర్గం బిఎస్పి అధ్యక్షులు బోడ జంగయ్య, కొత్త భాస్కర్ గౌడ్, కీసర మండలం అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి కంచమీద సంతోష్, గంగి సుధాకర్, చొక్కపురం శ్రీరాములు , అడ్వకేట్ బోడ శ్రీనివాస్, పాపి రెడ్డి, బిఆర్ఎస్ కీసర గ్రామ అధ్యక్షుడు  చినింగని బాల్ రాజు, శీలం శ్రీనివాస్, కీసర బంగారమైసమ్మ తల్లి దేవాలయ చైర్మన్ తుడుం యాదగిరి, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి , గౌరీ శంకర్ గౌడ్, కోలా నవీన్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, కొన్నింటి పోచయ్య , రామారం రమేష్, మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్,  దొంకెని రమేష్ గౌడ్, గోకా బాలస్వామి, బిట్ల చిరంజీవి, మాజీ ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్, దాయార బాల్ నరసింహ, దాయర బిక్షపతి , ప్రభాకర్ మల్లేష్, గండి యాదగిరి గౌడ్, కొమ్ము అర్జున్, గాలిగల్ల యాదయ్య దాయార సతీష్, తుడుం బాల కృష్ణ , నవీన్, కార్తీక్ , లక్ష్మణ్ గౌడ్ , సంతోష గౌడ్, అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది..

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు ఐఎన్టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు, ముత్యాల గణేష్ కుమార్ ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి బోయ రామ చందర్ యాదాద్రి భువనగిరి ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం సలహాదారులు అలిసేరి బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

# మేకల నాగిరెడ్డికి నివాళు లర్పించిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందాడు.శనివారం నాగిరెడ్డి పెద్దకర్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వద్దిరెడ్డి గూడెం గ్రామంలోని నాగిరెడ్డి నివాసంలో నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూనూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య,కమతం జగదీష్ రెడ్డి,రాజేష్ రెడ్డి,మేక రఘుపతి రెడ్డి,ముడుసు నిశాంత్,నాగార్జునా చారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు



సూర్యాపేట:నూతన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 డీఎస్సీలో నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ సర్వీసు నిబంధనలు సెలవు నిబంధనల పై అవగాహన తరగతులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్, సోమయ్య అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు హాజరై అవగాహన తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సమానమైన విద్యను అందించాలని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫార్మ్ ను అందించాలని, మధ్యాహ్న భోజన చార్జీలను పెంచాలని, ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఉపాధ్యాయులు సమాజం అనే అంశం పై సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ ఉపాధ్యాయులకు బోధించారు . మధ్యాహ్నంరెండవ సెషన్ లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మూలం వెంకట్ ఉద్యోగ ఉపాధ్యాయుల,సర్వీస్ నిబంధనలు, సెలవు నిబంధనల అంశాన్ని బోధించారు, నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో ,నిజాయితీగా పనిచేసి భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని సూచించారు. వృత్తి నిబద్ధత తో పాటు నిరంతర అధ్యయనం చేస్తూ సర్వీస్ అంశాల పట్ల అవగాహన కల్పించుకోవాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్, అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కె,రణ భారతి, జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి, క్రాంతి కుమార్, జిల్లా కార్యదర్శులు ఆర్, దామోదర్, బి, ఆదం, ఎం, నాగేశ్వరరావు, వి, రమేష్, సిహెచ్, రమేష్, డి,లాలు, కె, పాండురంగ చారి, కె, జ్యోతి, ఎం, రవీందర్, ఎన్, సాంబయ్య, డి, శ్రీనివాసచారి, చంద శ్రీనివాసరావు, ఆర్, శ్రీను, పి, అభినవ్, బి, ఆనంద్, టీ, కరుణాకర్ రెడ్డి ఏ సీనయ్య, రాంజీ, దయాకర్, ఎం, వంశీ, బి, పాపిరెడ్డి, బి, రమేష్, ఎం, యాదయ్య, కె, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిడబ్ల్యూఎంసి కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్ ఉర్సు-ఎస్ సి కాలనీ లో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ....నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వివిధ కాలనీ లో వాసులు రేషన్ బియ్యం లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు,రేషన్ డీలర్స్,డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళితజాతికి ఆదర్శంగా...నిలిచిన బాబుజగ్జీవన్ రావు

- వివక్షను జయించిన మహనీయుడు. - పార్లమెంట్ సభ్యుడిగా ప్రపంచ రికార్డు- సామాజిక న్యాయ పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం. హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర.
- అజాత శత్రువుగా రాజకీయ,సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్- బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం. ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం



తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్ మాట్లాడుతూ....జాతిపిత బాటలో పయనించి..అంటరాని శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్ రామ్.బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక న్యాయ పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం,,విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి,సమర్ధ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త..బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్ కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ,బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి,తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు.1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు.అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే .సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్,అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు.దళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత.అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు.రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది.దళితుల సామాజిక,రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు.1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా.. 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు.కమ్యూనికేషన్స్,రైల్వే,రవాణా,ఆహార,వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర.దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు.అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. 1928లో మజ్దూర్ ర్యాలీలో జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిలో పడ్డారు. దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే . తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే .జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు.అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు.సత్యాగ్రహం,శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు.అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్ తన 78వ ఏట కన్నుమూశారు.బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.అనుసరించిన ఆదర్శాలు.చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది... సేకరణ,వ్యాఖ్యత,జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

# అంబేద్కర్ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ లో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, డిఫెన్స్ మినిస్టర్ దళిత జన బాంధవులు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఎ.ల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహన్ రావు ముఖ్య అతిధిగా విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ... బీహార్ రాష్ట్రం లోజన్మించిన బాబు జగ్జీవన్ రామ్ భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, సామాజిక న్యాయం సమానత్వం కోసం, ముఖ్యంగా అణచివేతకు గురైన వారి కోసం పోరాడారని, దళితుల హక్కులు వారి సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కృషి చేశారన్నారు.లోక్‌సభకు ఎన్నికై కేంద్ర మంత్రి గా వివిధ క్యాబినెట్ పదవులను నిర్వహించారని డిఫెన్స్ మినిస్టర్ హోదాలో హెచ్.ఎ.ల్ పరిశ్రమకు విచ్చేసారని వారు పేర్కొన్నారు. చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డీజీ యమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్,ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గణేష్, కర్నెనాగరాజు, చంద్రరావు నాయక్, కూతడి కృష్ణా,సురేష్, నాగార్జున, వెంకటేష్, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్, ప్రధాన కార్యదర్శి శశికుమార్,ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్,విజయశ్రీ, ధనలక్ష్మి,పద్మజ,గడ్డంరమేష్,శంకర్, మురళి,ఉప్పలయ్య,బాబీ,సుదర్శన్, సృజన్,ప్రవీణ్ అన్ని యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త,స్వతంత్ర సమరయోధుడు" బాబు జాగ్జీవన్‌రామ్

ప్రజాగొంతుక,చౌడాపూర్:




చౌడాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్,118 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌడపూర్ మండల అధ్యక్షులు పరిగి అశోక్ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పరిగి అశోక్ మాట్లాడుతూ భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి,సంఘ సంస్కర్త డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్,118 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల సీనియర్ రాజకీయ నేతగా పనిచేశారు. కొన్ని రాజకీయ కారణాల వల్ల ప్రధాన మంత్రి కావల్సిన అతను కాలేకపోయారు,దళిత సమాజంలో పుట్టిన బాబు జగ్జివన్ రామ్,1908 సంవత్సరం,ఏప్రిల్ 05 న బీహార్ రాష్ట్రంలో జన్మించారు.బాబు జగ్జీవన్ రాం,కోల్కత్తా యూనివర్సిటీలో,బీఎస్సీ, పి హెచ్ డి చేశారు.బీహార్ యూనివర్సిటీ నుండి విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్తావన. భారతదేశంలో అంటరాని తనాని కి, కుల వివక్షకు,పోరాట యోధుడు. స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, 1935లో అంటరాని ప్రజల కోసం సమానత్వం కోసం ఆలిండియా డిప్రెషన్ క్లాస్ సంఘం వ్యవస్థాపన చేశారు.భారత మొదటి ప్రధానమంత్రి నెహ్రూ క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా,1971లో బంగ్లాదేశ్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ విముక్తికి సహకారం చేశాడు.1974 లో భారతదేశంలో కరువు ఆహార కొరత సమయంలో భారత వ్యవసాయ శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు మోస్తూ భారత ప్రజలకు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసే హరిత విప్లవ వ్యవస్థను ఏర్పాటుచేసిన గొప్ప మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మాజీ జెడ్పిటిసి నాగరాజు యాదవ్,మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్,బిజెపి పార్టీ అధ్యక్షులు బి.శ్రీను,మాజీ పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,చౌడపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి. కుమార్,రాములు మండల సలహాదారులు,చౌడపూర్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు భరత్, అంబేద్కర్ కమిటీ సభ్యులు నవీన్, వెంకటేష్,శ్రీను,నరేష్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాము,కావలి. గోపాల్,శరత్,మల్కయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్శ్రీ



చౌటుప్పల్ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ కళ్యాణం ఉత్సవంలో భాగంగా శనివారం దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం నవగ్రహమంటపారాధన మరియు ధ్వజ రోహణ కార్యక్రమం వేద పండితులచే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ ఆదివారం ఉదయం శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా చౌటుప్పల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రావాలని సుమారు పదివేల మందికి భోజనం మరియు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు దాతల సహకారంతో మంచినీరు మజ్జిగ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, సుర్వి నర్సింహా గౌడ్ మోగుదాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి మంచి కంటి భాస్కర్ గుప్తా, దాచేపల్లి ప్రకాష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బోడిగ బాలకృష్ణ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సామిడి రాఘవ రెడ్డి , ఉడుగు మల్లేష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్ బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేశ, మునుకుంట్ల జంగయ్య గౌడ్ పాశం రామాంజనేయులు, బొబ్బిళ్ళ రాజేందర్ బొబ్బిళ్ళ కాళేశ్వర్, దాడి సురేందర్ రెడ్డి నల్ల పర్వతాలు యాదవ్, వనం ధనుంజయ, బడుగు శ్రీరాములు బడుగు బాలరాజు గోశిక బాల నరసింహ గోశిక రవి గోషిక నరసింహ, వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ శ్రీ పెద్ది కిషోర్ శర్మ రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు

# బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్

తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ కొత్త బస్టాండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ 118 వ ,జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహా మేధావి అని గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యుడిగా, కేంద్రమంత్రిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలందించిన గొప్ప రాజకీయ వేత్త అని కొనియాడారు. అస్పృశ్యత, అంటరానితనం కు వ్యతిరేకంగా కుల రహిత సమాజం కోసం బడుగుల పక్షాన పోరాడిన సామాజిక వేత్త అని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అలాంటి మహనీయుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవసలహా దారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మ గానీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, , జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్ పట్టణ గౌరవ సలహాదారులు మాది రెడ్డి గోపాల్ రెడ్డి, నాయకులు అయిత గాని మల్లయ్య గౌడ్ ,ఆకుల మారయ్యా, రాపర్తి సురేష్ గౌడ్, బొమ్మ గానీ వెంకన్న గౌడ్, పెగ్గే పురం నర్సయ్య,సరగ%శీ%డ్ల కొటేష్,జలగం లోకేష్,పందిరి మల్లేష్ గౌడ్, రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బానోతు జానీ నాయక్,కొత్త పెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ లను నిర్మూలించాలి డివైఎఫ్ఐ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లను నిర్మూలించాలనిడివైఎఫ్ఐ జిల్లా వ్యాప్త సమరభేరి సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని చౌటుప్పల్ లో పోస్టర్ విడుదలచేస్తూ చౌటుప్పల్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి సీఐ మన్మధ కుమార్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగు లతో మోసపోయి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు యువత మంచి మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు

# ఘనంగా మాంటిస్సోరి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 5)సూర్యాపేట :




జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు. ఆ పాఠశాలలో చదివి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ భూమిరెడ్డి, డాక్టర్ నారాయణరావు, మారం లింగారెడ్డి, బ్రహ్మానందరెడ్డి ధనేశ్వరరావు,మోటివేటర్ పూర్ణ శశికాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుజాత రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాలు అందజేసిన గజ్వేల్ సి.ఐ సైదా

రామకోటి రామరాజు చేపట్టిన గోటి తలంబ్రాల దీక్ష అద్భుతమన్నారు



శ్రీరామకోటి భక్త సమాజం చేపట్టిన కోటి తలంబ్రాల దీక్షలో గజ్వేల్ పోలీస్ శాఖ వారు కూడా పాల్గొని భక్తితో భద్రాచల సీతారాముల కల్యానానికి మా వంతుగా గోటి తలంబ్రాలు ఓలిచి అందించామని శనివారం నాడు గజ్వేల్. సి.ఐ సైదా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు మన ప్రాంతం నుండి భద్రాచల తలంబ్రాలు తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం మోహన్ రెడ్డి సార్ పాల్గొన్నారు.

# భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల మున్సిపాలిటీ 26 వ,27వ బూతులలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ, ఇటికాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమగొని శంకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు, భారత ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేసినారు అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, లింగోజిగూడెం మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కిసాన్ మోర్చా మాజీ పట్టణ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, మాన్ కి బాత్ కన్వీనర్ గుండపల్లి వెంకట్ రెడ్డి, ఎర్ర నరసింహ , పర్నే శేఖర్ రెడ్డి,తండు కుమార్ గౌడ్, బాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ... సన్న బియ్యం

ప్రజా గొంతుక,చౌడాపూర్:



పరిగి నియోజకవర్గ శాసనసభ్యుడు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం శనివారం రోజున చౌడపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మరియు గిర్ధవర్ లింగప్ప. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం పైచిలుకు రోజులలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం,హామీలను నెరవేరుస్తుంది అని అన్నారు. అదేవిధంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ ఫ్రీ బస్,రెండు లక్షల రుణమాఫీ,కొత్త రేషన్ కార్డుల జారీ,పేద బడుగు బలహీన వర్గాలకు సన్నబియ్యం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య,యాదయ్య,నర్సింహులు, యువనాయకులు గోపాల్, నర్సింహులు,శరత్, రాజశేఖర్,రాఘవేంద్ర. తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత మన అందరి బాధ్యత

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు... పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి తెలియజేశారు. పరిశుభ్రత మన అందరి బాధ్యత అంటూ... చెత్త వేయడం కోసం రెండు చోట్ల డస్ట్ బిన్లు ఏర్పాటు చేయడం జరిగింది దయచేసి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అక్కడ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లలో వేయవలసిందిగా.. కోరడం జరిగింది పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి పెద్దపులి నాగారం

# బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు 41 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకుడు పోలేపక భాస్కర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ పోలెపాక భాస్కర్ తో కేక్ కట్ చేయించి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ,39 వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె చేరాలు పాల్గొన్నారు.

# శ్రీ బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించినకార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 5,

బాబుజీ అని ముద్దుగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ జీవితం,సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఈరోజు ఏప్రిల్ 5వ తేదీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవల్ని మరోసారి గుర్తు చేసుకుంటూ,మనం ప్రతియేటా ఏప్రిల్ 5వ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం అని తెలిపి రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నీవార్లు అర్పించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు. వారితో స్థానిక నాయకులు మావిన్ గౌడ్,బైకన్ సాయిలు యాదవ్,పీటర్,సి ప్రభాకర్,మంగలి మనయ్య,రవి,కుమ్మరి మనయ్య,కిషోర్ ముదిరాజ్,కృష్ణ,శ్రీను,శ్రీకాంత్ తదితరులు.






# సోలార్ తో.. విద్యుత్ ఛార్జిలు ఆదా: శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, 05 (ప్రజాగొంతుక):

సోలార్ ద్వారా సౌర శక్తిని వినియోగిస్తే భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దానివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ధూబే కాలనీ బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ లో 8 లక్షల 40 వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 14 కే వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సహజ వనరులను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తగ్గిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకుని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు 14 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వారిని కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్, బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు యాదవ్, విజయ్ భాస్కర్, విజయ్ కుమార్, కిరణ్, మురళి, దేవేందర్, ఝాన్సీ, జాషువ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారామచంద్రస్వామి వారికిఅష్టోత్తర శతఘటాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



శ్రీ సీతారామ కళ్యాణ సహిత వసంత నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరములో శనివారం 73వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అష్టోత్తర శతఘటా భిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అర్చకులు ధరూరీసింగరాచార్యులు రాఘవాచార్యులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ అష్టోత్తర నామార్చనతోపాటు ఎదుర్కొల్లు మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ తలంబ్రాలు మహిళలతో కలిపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన “భజ రామం”

శేరిలింగంపల్లి ప్రతినిధి, 05 (ప్రజాగొంతుక):



మాదాపూర్ శిల్పారామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ వాణి నృత్యనికేతన్ నాట్య గురువులు బాలాత్రిపురసుందరి శిష్య బృందం చే “భజ రామం” శ్రీ రామచంద్రమూర్తి పై వివిధ వాగేయకారులు రచించిన రామ కీర్తనలను సమర్పించారు. రామాయణ శబ్దం, తక్కువేమి మనకు నగుమోము, మా రామచంద్రునికి, శ్రీ రామ జయ రామ, కోదండ రాముడవై, కొలువైఉన్నడే అంశాలకు సంయుక్త, శశికళ, దీక్షితులు, నేత్ర, ప్రియా హాసిని, అంబికా, చరణ్, అనన్య, సంజన, ఇషితా , ఐశ్వర్య, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం బాల త్రిపురసుందరి, గాత్రం శాస్త్రి , మ్రిదంగం రాజగోపాలాచారి, వయోలిన్ శివ కృష్ణ స్వరూప్, వేణువు మురళి, ఎఫెక్ట్స్ జయకుమారాచార్యులు సహకరించారు.

# "పాటపై తూట-పాలకుల అణిచివేత" సభను జయప్రదం చేయాలి

-గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కొండ్ర నర్సింగరావు
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



గద్దర్ మీద తూటాలు పేల్చిన ఏప్రిల్ ఆరవ తారీఖున ఏర్పాటు చేసిన "పాటపై తూటా - పాలకుల అణచివేత" సభను జయప్రదం చేయాలని గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోండ్ర నర్సింగరావు పిలుపునిచ్చారు. హన్మకొండలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ....గద్దరన్న ప్రజలను మేల్కొల్పాలని ప్రయత్నిస్తే, పాలకులు కాల్పులు జరిపారని అన్నారు. ప్రశ్నించే వాళ్లను అణచివేయాలని పాలకులు అనేక విధాలుగా ప్రయత్నిస్తారని గద్దర్ ఉదంతం చాటి చెప్పిందని,ఆ సంఘటన జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ కమిటీ జనరల్ సెక్రటరీ డా. జిలుకర శ్రీనివాస్,గద్దర్ కమిటీ కార్యదర్శులు ఎబినైజర్,కెయు జాక్ నాయకులు మంద వీరస్వామి,టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్,అర్జున్,సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు నలిగంటి చంద్రమౌళి,విసికె వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి,బిఎల్ఎఫ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో నవభారత నిర్మాణంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనలో హరిత విప్లవం ఎనలేని కృషిచేసిన మహానీయుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఇలాంటి మహానీయుల చరిత్ర సమాజం ముఖ్యంగా పీడిత సమాజం ఎప్పటికీ మరువలేదని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఊదర్ వెంకటేష్ మహాజన్ బక్క శ్రీనాథ్ మేడి యాదయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి ఆరుట్ల లింగస్వామి సుక్క సుదర్శన్ చింతల సాయిలు దోనకొండ కృష్ణ మంకాల లింగస్వామి చీమకండ్ల శ్రీనివాస్ బోదుల లింగస్వామి బోయ సృజన్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, 05 (ప్రజాగొంతుక):**



బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా మసీద్ బండ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో జన్మించి, విద్యార్థి దశ నుండే సామాజిక సమస్యలపై అవగాహన చేసుకుంటూ, కుల వివక్షను ఎదురకొంటూ విద్యను పూర్తి చేసిన గొప్ప రాజనీతజ్ఞుడని అన్నారు, ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు,.భారతదేశ రాజకీయాలలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందిన నాయకుడని, భారతదేశ ఉప ప్రధానిగా, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ప్రభుత్వాలలో వ్యవసాయ ,రక్షణ మంత్రిగా పనిచేసి దేశ క్షేమం కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొన్నున్నారని గుర్తు చేసారు, సామాజిక న్యాయం కోసం పోరాడుతూ అంటరానితనాన్ని రూపుమాపుతూ, వ్యవసాయ రంగంలో హరిత విప్లవం కోసం కీలక పాత్ర పోషించిన నాయకుడని , ఆయన చేసిన సేవలు, పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవులు ,నాగుల్ గౌడ్ , మణి భూషణ్, నర్సింగ్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్ ,వెంకటస్వామి రెడ్డి ,నరసింహ చారి, కుమార్ యాదవ్, మనోహర్ గౌడ్, మహేష్ యాదవ్ ,ఆంజనేయులు సాగర్, నర్సింగ్ రావు , ఎత్తరి రమేష్ ,మాణిక్ రావు, శ్రీనివాస్ యాదవ్ ,కిషోర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, అరవింద్, గణేష్ ముదిరాజ్, విజేందర్, పృథ్వీ గౌడ్, రాయల్ ఆంజనేయులు యాదవ్ ,పట్టాభిరామ్ , ప్రభాకర్ , శివారెడ్డి ,%౦ఎ% చాంద్, సురేష్, మల్లారెడ్డి, రాజు ,సురేష్, చందు, రాము, మహిళా నాయకులు రెడ్డమ్మ,కోమలి, మీనా, జ్యోతి, స్వప్న ,కల్పనా, రాణి , కళ్యాణ్ మొదలగు వారు పాల్గొన్నారు..

# అంజన్న జయంతి కి లడ్డు ప్రసాదం సిద్ధం

ప్రజా గొంతుక /మల్యాల



మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి చిన్న జయంతి సందర్భంగా స్వామివారి భక్తుల కోసం సుమారు 5 లక్షలు లడ్డూ ప్రసాదం సిద్ధం చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. లడ్డు తయారీకి గాను తయారీ 650 కిలోల నెయ్యి, 10 క్వింటాళ్ళ శనిగే పిండి,75 కిలోల కాజు, 10 క్వింటళ్ళ చక్కర, వాడుతున్నట్లు తెలిపారు.




# 10 వతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో...

పాల్గొన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా గొంతుక):

పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం తో పూలబోకేన ఇచ్చి సన్మానించడం జరిగింది. గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్టి.జాన్స్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో చదువు యొక్క విలువ,జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల గౌరవంచక్కటి మాటలతో ఆకట్టుకొని అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువతో సన్మానించి పూల బోకెను అందజేసి వీడ్కోలు సమావేశానికి హాజరైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కుల వివక్షతను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**





చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు అన్నారు. స్వాతంత్ర్య సమరంలో సైతం పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుంచి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ఆయన నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడం తో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపన లో కీలక పాత్ర వహించారని తెలిపారు. 1974లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరత కు పరిష్కారం చూపారని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. అందరూ ఆయన బాటలో నడుస్తూ సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ గౌరీ శంకర్, కొయ్యల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు రఘురాం,నాయకులు మహబూబ్ అలీ,రాములు,రాజగోపాల్, గుద్దటి బాలరాజ్,నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శి నవనీత

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం రేషన్ షాపుల నుండి పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందాలని సన్న బియ్యం కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి నవనిత పంపిణీ చేస్తూ ప్రారంభం చేశారు ఈ సందర్భంగా నవనీత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు పంచాయతీ కారోబార్ వనం జనార్ధన్ రేషన్ డీలర్ రత్నయ్య. నాయకులుతదితరులు పాల్గొన్నారు

# జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిస్తాం

గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




అమరజీవి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని. ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తామని. గోశిక కరుణాకర్ అన్నారు. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. జగ్జీవన్ రామ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొని సమాజంలోని ఒక వర్గం పై జరుగుతున్న దోపిడీ సామాజిక బహిష్కరణకు. వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. దేశంలోనే చాలా సంవత్సరాలు ఎంపీగా. మంత్రి గా. ఉప ప్రధానిగా పని చేసి రికార్డ్ సృష్టించిన వ్యక్తి. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి గా వెలిగారని అన్నారు. ఆయన నడిచిన బాటను అనుసరించి ఆయన ఆదర్శాలను. నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించడానికి కడవరకు పోరాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ. బోదాసు నరేష్. నాయకులు చీర్క సంజీవరెడ్డి. కందాల రవీందర్ రెడ్డి. బోయ యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నిషేధించిన పురుగు మందులను రైతులు వాడకూడదు

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్




కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ బి సి ఐ ప్రాజెక్టు వారు ఎరుపు రంగు కలిగి అత్యంత విషపూరితమైన పురుగుమందులు వాడకూడదని అదేవిధంగా పురుగు మందు పిచికారి చేయు సమయంలో పిపిఇ వాడాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ మరియు అజయ్ లు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ( డబ్ల్యూహెచ్ఓ ) నిషేధించిన పురుగు మందులను రైతులు వాడకూడదని సూచించారు ఈ పురుగు మందులు మానవాళికి మరియు పర్యావరణానికి హాని చేస్తాయని చెప్పారు అదేవిధంగా రైతులు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు రక్షణ దుస్తులుధరించాలని చెప్పారు రక్షణ దుస్తులు ధరించకపోతే పురుగుమందు ప్రభావం పిచికారి చేసే మనిషిపై పడి ఆరోగ్య సమస్యలు వస్తాయని వివరించారు ఈ కార్యక్రమంలో బీసీఐ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, అజయ్ మరియు గంగారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి ముస్తాబైన రామాలయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 5:



తెలంగాణలోని అతి పురాతనమైనటువంటి శ్రీ కోదండరామస్వామి దేవాలయం మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో ఉన్నది. శ్రీ కోదండ రామస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని గత సంవత్సరం మాదిరిగానే గ్రామ పెద్దలు ప్రజలు వివిధ వృత్తుల వారు తమ వంతు సహాయాన్ని ధన రూపంగా, వస్తురూపమైన, అందించి ఈ సంవత్సరం కూడా ఆదివారం రోజున సీతారామచంద్ర స్వాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి గ్రామ పురహితులు, వేద పండితులు శ్రీ శాస్త్రుల వామన్ శర్మ ఆధ్వర్యంలో సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లను చేయడం జరిగింది. కావున గ్రామంలోని పెద్దలు, ప్రజలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని వామన్ శర్మ తెలిపారు.




# మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతివేడుకలు

తెలంగాణ బిజెపి రాష్ట్ర గిరిజన మహిళ మోర్చా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హైదరాబాద్ :ఏప్రిల్: 05

కులరహిత సమాజానికై పోరాటం చేసిన ఆదర్శనీయుడు, సామాజిక సమానత్వానికై కృషి చేసిన మహనీయుడు,దళిత ఆత్మగౌరవాన్ని అత్యున్నతగా నిలిపేందుకు పాటుపడిన మార్గదర్శకుడు, పరిపాలన దక్షతో అఖండ భారతానికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించిన ఎర్రగడ్డ డివిజన్ నివాసులం .ఆ మహనీయునికి ఇవే మా మనసుమాంజలి.



# దళిత సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

స్థానిక దళిత సంఘం అధ్యక్షులు కర్రె నర్సిములు

ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో చిన్న గేట్ ప్రధాన చౌరస్తాలో దళిత జాతి ముద్దుబిడ్డ భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర సమరయోధుడు,సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను స్థానిక గ్రామ దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె నర్సిములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.తర్వాత మండల యువజన సంఘం ముఖ్య నాయకులు,సభ్యులు గ్రామ సంఘం ముఖ్య నాయకులు, సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ ఇరిగేషన్ పై సమీక్ష సమావేశం

నీటి పారుదల అధికారుల సమీక్ష లో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



వర్షకాలం లో కురిసిన ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి చెరువు లకు మల్లించుకునేలా సహజ మార్గాలను (ఫీడరు ఛానెల్స్ ) పటిష్టం చేసుకోవాలన్నారు మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల రంగంలో నిష్ణాతులైన రిటైర్డ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, మునుగోడు నియోజకవర్గ పరిధిలో పనిచేసే నీటిపారుదల అధికారులు, పలు మండలాల ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతల వారిగా అభివృద్ధి చేసుకోవాలని.. మొదటి విడతగా 124 చెరువులు 17 చెక్ డ్యాములు, ఒక అని కట్స్,41 భూ అంతర్గత చెక్ డ్యాం లు, ఫీడర్ చానల్స్ అన్ని కలుపుకొని 193 పనులు అభివృద్ధి చేయడానికి ఎస్టిమేషన్స్ వేసి ఉన్నతాధికారులకు ప్రపోజల్స్ పంపించారు.ఈ వేసవిలో యుద్ధ ప్రాతిపదికన చేసే పనులపై సుదీర్ఘ చర్చ జరిగింది.ముఖ్యంగా వర్షపు నీరు చెరువులలో కి చేరడానికి సహజమార్గాలైన ఫీడర్ చానల్స్ ని పటిష్టం చేయడం, చెరువు కట్టలను పటిష్ట పరచడం,చెరువుల్లో పూడిక తీసి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచే విధంగా పనులు వేగవంతం చేయాలన్నారు.మునుగోడు మండలం లో 5 ఫీడర్ ఛానల్స్, నాంపల్లి మండలంలో 4 ఫీడర్ చానల్స్, చందూరు మండలంలో 7 ఫీడర్ చానల్స్, గట్టుప్పల్ మండలంలో 1 ఫీడర్ ఛానల్, నారాయణపూర్ మండలంలో 2 ఫీడర్ చానల్స్, మర్రిగూడ మండలంలో 3 ఫీడర్ చానల్స్, చౌటుప్పల్ మండలంలో 2 ఫీడర్ చానల్స్ పనులు పూర్తిచేసి వీటి పరిధిలో ఉన్న చెరువులను వర్షపు నీటితో నింపాలన్నారు.ఫీడర్ చానల్స్ అభివృద్ధి చేసే సందర్భంలో భూసేకరణ లాంటి అంశాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయడానికి రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి ఉపయోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.రాబోయే మూడున్నర సంవత్సరాలలో విడతల వారీగా చిన్న నీటి వనరులను పటిష్టపరుచుకుని నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూడాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో చందూరు ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వోలు, తెలంగాణ రిటర్న్ ఇంజనీర్స్ ఫోరం నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి తో పాటు రిటైర్డ్ అధికారులు, మాల్ డివిజన్ డిప్యూటీ ఎస్ ఈ భద్రు, ఈ ఈ ఎలమంద, మర్రిగూడ డివిజన్ ఈ ఈ రాములు, చౌటుప్పల్ డివిజన్ ఈ ఈ మనోహర్, డి ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగజీవన్ రావ్ స్ఫూర్తి గా తీసుకొని యువత ముందుకెళ్లాలి

ఉప్పల్ నియోజకవర్గం 5 ఏప్రిల్ 2025 న్యూస్ టుడే ప్రజా గొంతుక ప్రతినిధి

షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు చిల్కానగర్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, రాపోలు రాములు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ శాఖల్లో కేంద్రం మంత్రిగా పనిచేసి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోంద్ర రాములు, పల్లాటి డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులైన బూర్గుల రమేష్, జెల్లీ మోహన్, రాజేష్ ముదిరాజ్, డప్పు దత్త సాయి, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవిందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోనె శ్రీకాంత్. సంఘం ప్రతినిధులు రామ్చర్ల బలరాం, పొడిశెట్టి కృష్ణ, పల్లె నర్సింగ్ రావు, నీరుడు అంజన్ కుమార్, వివి నరసింహ, రామ్ చందర్, పల్నాటి కృష్ణయ్య, దేవుళ్ళ పురుషోత్తం, మాస శేఖర్, అంతగల్ల అశోక్, అల్లిబిల్లి మహేందర్, కూరెల్లి యాదగిరి, మంచినీళ్ల శ్రీనివాస్, వాతల యాదగిరి, చంద్రయ్య, చింతల ఐలయ్య, మారపాక నాగయ్య, మరపాక సాయిలు, నరసయ్య, మాస దామోదర్, సుందర్, రాజు, సుదర్శన్ పల్లె రాములు, జేరిపోతుల చంద్రయ్య, బొల్లం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంపంపిణీ పథకం కాదు..పేదలకు వరం

బల్మూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :



సన్న బియ్యం పంపిణీ అనేది సంక్షేమ పథకం కాదని.. ఆ స్కీమ్ పేదలకు వరమని బల్మూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.శనివారం బల్మూర్ మండలంలోని కొండనాగుల, పోలిశెట్టిపల్లి,గోధల్ గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్ కు వద్దా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలే అవుతున్న ఇప్పటికే చాలా సంక్షేమ పథకాలు అమలు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ రాఘవులు,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్,మాజీ ఎంపీటీసీ,కిసాన్ సెల్ అధ్యక్షులు కరీమా బేగంఖదీర్, ఎల్లికంటి శ్రీనివాసులు, శైలేష్, ఉపాధ్యక్షులు మాషన్న, మహమూద్, జగన్, బుచ్చయ్య, చంద్రమౌళి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్,సజ్జు,ఉమామహేశ్వర డైరెక్టర్ సైదులు,గొయ్య వెంకటేష్,కోరే రమేష్,గంట్ల సునీల్,ఆకారపు పరమేష్, అంజి,రాజేందర్,తిరుపతయ్య,మహేష్, చంద్రమౌళి,మద్దెల అర్జున్,మహిళా నాయకురాలు పద్మ,చిట్టి,డీలర్లు,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు...



# బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళులు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుదళిత హక్కుల పోరాటయోధుడు భారతదేశ ఉప రాష్ట్రపతి బాబు జగ్జీవన్ రావ్ 118 వ జన్మదిన వేడుకల్ని శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రావు కృషి ఎనలేనిది అన్నారు భారతదేశంలో 50 సంవత్సరాలు రిజర్వేషన్లను పార్లమెంటులో కాపాడుకుంటూ వచ్చిన గొప్ప సామాజికవేత్త జగ్జీవన్ రామ్ అన్నారు పాలకులు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య మాజీ ఎంపీపీ కవ్వం పెల్లి లక్ష్మీ దుర్గయ్య దళిత నాయకులు బాపయ్య నేతరిపోచయ్య కాంపెల్లి నారాయణ బసంపల్లి శ్రీనివాస్ ఎర్ర శంకర్ లచ్చయ్య సదానందం రవీందర్ సచిన్ రవి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు కొండ రవి కంపల్లి రాజేశం వడ్డూరి శ్రీనివాస్ కొండయ్య నాజర్ సంపత్ ఓదెలు లతోపాటు పలువురు పాల్గొన్నారు



# సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం....

బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టడమే లక్ష్యంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమం పేద ప్రజల నుండి మంచి ఆదరణ పొందుతుందన్నారు పేద ప్రజల కంచంలో సన్న బియ్యం బువ్వ పెట్టడం వారి జీవితాల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అన్నారుఈ కార్యక్రమంలో పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆకిరెడ్డి శ్రీధర్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి మేకల ఉపేందర్ రెడ్డి, సిద్దుల గుట్ట డైరెక్టర్ శివరాములు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి అనిల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎల్లేష్, బాలరాజు, లింగం, ఉమేష్, ప్రభాకర్, ఆగయ్య, దయాకర్, బాబు, రేషన్ డీలర్ మేకల వేణు, తదితరులు పాల్గొన్నారు...



సమాజంలో అణగారిన వర్గాలసంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త,స్వాతంత్ర సమరయోధులు,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ జగ్జీవన్ రామ్ గారి జయంతిసందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ శ్రీరామనవమి శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 05 (ప్రజాగొంతుక) ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలన్న సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.నేడు శ్రీరామ నవమి సందర్భంగా ఆయన శేరిలింగంపల్లి ప్రజలకు,కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు,పాత్రికేయ మిత్రులకు,అభిమానులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.



## బచ్చన్నపేట మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి , యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నదని , సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా జరుగుతుందని తెలియజేశారు. 'ధర్మో రక్షతి రక్షితః' సామాజిక విలువను తూ.చ తప్పకుండా ఆచరించి, ధర్మాన్ని, విలువలను కాపాడేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత ప్రజాపాలకుడు సీతారామచంద్రుడు అని పేర్కొన్నారు. భారతీయులకు ఇష్ట దైవమని కీర్తించారు. లోకకల్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర భార్యాభర్తల బంధం అజరామరమైనదని, భవిషత్తు తరాలకు ఆదర్శనీయమైనదని వివరించారు. సీతారాములవారి ఆశీస్సులు సదా మండల ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని శ్రీసీతారాములను ప్రార్థిస్తున్నట్టు తెలియజేశారు



## ఘనంగా వాణి ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాలు..




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిశ్రీనిధి ఫంక్షన్ హాలులో వాణి ఉన్నత పాఠశాల 26వ వార్షికోత్సవంఘనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాస్కరుని సుమలత వ్యవహరించగా ముఖ్య అతిథి గా బచ్చన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హమీద్, ఉపాధ్యాయ సంక్షేమ నిధి గౌరవాధ్యక్షులు వేముల బాలరాజు, ప్రత్యేక అతిథి గా భాస్కరుని పృథ్వీరాజు ఆంగ్ల ఉపాధ్యాయులు, భాస్కరుని నిఖిల డైరెక్టర్ సైబర్ ఎడ్జ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అమెరికా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట ఎస్సై హమీద్,మాట్లాడుతూ వాణి ఉన్నత పాఠశాల 26 సంవత్సరాలనుండి విద్యార్థులకు సేవలు అందించడం, మాములు విషయం కాదని నాణ్యమైన విద్య అందించటం ద్వారానే ఇది సాధ్యమౌతుందని అలాగే విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. విద్యార్థులు దృఢత్వం కల్గి ఉండాలని చదువు మార్కుల కొరకు కాకుండా జ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి చదవాలని అన్నారు. నిఖిల మాట్లాడుతూ పెదపిల్లలకు మా సంస్థ నుండి గత సంవత్సరం 30 మంది విద్యార్థులకు ఉపకారవేతనం అందించాము ఈ స్కూల్ లో చదివే పిల్లలకు, అలాగే వచ్చే విద్యా సంవత్సరము కూడా మరో 30 మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందిస్తామని,ఈ స్కాలర్షిప్ 10 వ తరగతి పూర్తి అయ్యే వరుకు ఇస్తామని, పేద విద్యార్థుల కు మంచి విద్యను అందించాలని మా సంస్థ ఉద్దేశమని ఈ అవకాశము సద్వినియోగము చేసుకోవాలని సూచించారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యా విధానము లో వచ్చే మార్పులకు అనుగుణంగా బోధనలో మార్పు తెస్తూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో ఈ పాఠశాల ముందు ఉంటుందని తెలిపారు. ఐ ఐ టి లో శిక్షణను ఇవ్వటము ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులలో పెంపొందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు బుచ్చిరెడ్డి,మాట్లాడుతూ మండలము లోనే ఉన్నతమైన పాఠశాల అని ప్రతి సంవత్సరం 10 వ తరగతి ఫలితాలలో మొదటి స్థానములో నిలుస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను చూసి కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,




## ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో తోడ్పడతాయి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, 05 (ప్రజాగొంతుక): స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాజారాం కాలనీ లో సీనియర్ నాయకులు రఘునాథ్ రావు ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని, నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు,అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి... మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద క్రీ.శే భారత దేశ మాజి ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జివన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కోవతులతో ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా అతను మాట్లాడుతూ,,ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీనజనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ మరి ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేశారు అని అన్నారుభారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది అని ఆయన అన్నారు.స్థానిక నాయకులతో కలిసి కోవతులతో ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో కాసారపు శ్రీనివాస్, అల్ల%శీ% సతీష్, గాజుల శివశంకర్, జంగం కొంరయ్య, కందుల అశోక్ , మాటూరి ఎల్లయ్య, తోట గట్టయ్య, మేర శంకరయ్య, బోయిని కుమార్, అసరి వెంకటేష్, పేరం కొమురయ్య, దొంగల రవి, బండారి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.